# Scientific Talk
# On
# Advances in Nano Materials Research – Career Opportunities
**(22-02-2023)**

The Department of Chemistry organized a Scientific Talk on **Advances in Nano Materials Research –Career Opportunities o**n 22nd February 2023 by **Dr. B.L.V. Prasad, FASc, FRSC, Director, Center for Nano and Soft Matter Sciences, Bangalore.** In his talk he focused mainly on Nano Materials Research. The programme started at 2.00 PM with the welcome address by Smt. K. Swathi, Lecturer in Chemistry. Opening remarks and introduction of the programme was given by the Principal Dr. V. Narayana Rao. Prof Prasad highlighted the applications of nanomaterials in the management of waste water and the requirement of large scale production of nanomaterials. He also mentioned that a large scale production of nanomaterial is possible. He emphasized the need of taking the laboratory level experiments to the real problems. He also explained the applications of nanomaterials in forensics, federal lab research, Military and national security, Energy capture and storage, Electronic industries, Material science including textiles, polymers.




GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
K. B. N. College
Lat 16.523893°
Long 80.612343°
22/02/23 02:21 PM GMT +05:30
Google







epaper.eenadu.net

## నానో టెక్నాలజీలో ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న బి.ఎల్.వి. ప్రసాద్

**చిట్టినగర్, న్యూస్‌టుడే :** నానో టెక్నాలజీపై పట్టు సాధించడం వల్ల విస్తృతమైన ఉపాధి అవకాశాలను సొంతం చేసుకోవచ్చని సెంటర్ ఫర్ నానో అండ్ సెల్ఫ్ మేటర్ సైన్సెస్ (బెంగళూరు) డైరెక్టర్ బి.ఎల్.వి. ప్రసాద్ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నానో టెక్నాలజీ ఆవిష్కరణలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో సాంకేతిక పరిజ్ఞానంలో విస్తృతమైన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు. విద్యార్థులు వాటిపై దృష్టి సారించి లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్స్ వి.నారాయణరావు, టి.భాగ్యకుమార్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ కృష్ణవేణి, అధ్యాపకులు శైలజ, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

Date : 24/02/2023 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 06

ABN ఆంధ్రజ్యోతి

## నానో టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు

**వన్‌టౌన్, ఫిబ్రవరి 23:** నానో టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని బెంగళూరులోని సెంటర్ ఫర్ నానో అండ్ సెల్ఫ్ మేటర్ సైన్సెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎల్‌వీ ప్రసాద్ అన్నారు. గురువారం కేబీఎన్ కళాశాలలో నేషనల్ సైన్స్‌డేను పురస్కరించుకుని నానో టెక్నాలజీ ఆవిష్కరణలపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. నానో సాంకేతిక పరిజ్ఞానంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అవి ఇంకా విస్తృతం కావాల్సిన అవసరముందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ భాగ్యకుమార్, ఐక్యూఏసీ కో- ఆర్డినేటర్ డాక్టర్ జి. కృష్ణవేణి అధ్యాపకులు ఓ. శైలజ, స్వాతి, కేపీటీ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

Date: 24/02/2023, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ప్రజాశక్తి

## సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలి

**ప్రజాశక్తి-వన్‌టౌన్**

విద్యార్థులు సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని గురుగోవింద్‌సింగ్ ఫౌండేషన్ ఛైర్మన్ కులదీప్‌కౌర్ అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం కేబీఎన్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా కులదీప్‌కౌర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు అండగా ఉండే లక్ష్యంతో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలను అందిస్తున్నామన్నారు. అన్ని విద్యా సంస్థల్లోనూ పేద విద్యార్థులకు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నామన్నారు. కులమతాలకు అతీతంగా సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమానుబంధాలతో జీవించాలని, కష్టంలో ఉన్న ఎదుటి వ్యక్తికి సాయమందించాలని గురగోవింద్‌సింగ్ బోధించారన్నారు. ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు గురుగోవింద్‌సింగ్ ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. ప్రతి ఏటా లక్షకు తగ్గకుండా స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నారని అభినందించారు. ఈ ఏడాది తమ కళాశాల విద్యార్థులకు సుమారు లక్షాపాతిక వేలను అందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి పరంజ్యోత్‌సింగ్, సభ్యురాలు కరంబీర్‌కౌర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భాగ్యకుమార్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కష్ణవేణి, అధ్యాపకులు డాక్టర్ కే కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

## నానో టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** నానో టెక్నాలజీలో పట్టు సాధించటం ద్వారా విస్తతమైన ఉపాధి అవకాశాలను సాధించవచ్చని సెంటర్ ఫర్ నానో అండ్ సెల్ఫ్ మేటర్ సైన్సెస్ (బెంగుళూర్) డైరెక్టర్ ఆచార్య బీఎల్వీ ప్రసాద్ అన్నారు. కెబిఎన్ కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా నానో టెక్నాలజీ ఆవిష్కరణలపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య బీల్వీ ప్రసాద్ మాట్లాడుతూ నానో సాంకేతిక పరిజ్ఞానంలో విస్తతమైన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు. అవి మరింతగా పెరగాల్సిన అవసరముందన్నారు. వాటిపై విద్యార్థులు దష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.భాగ్యకుమార్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.కష్ణవేణి, అధ్యాపకులు ఓ.శైలజ, స్వాతి, కేపీటీ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య బీఎల్వీ ప్రసాద్